


బస్సు దిగిన ఇందిర చుట్టూ పరకాయించి చూసింది. బండి కనబడుతుందేమోనని—కాని ఆమెకి ఆశాభంగమే ఎదురయింది. రోడ్డు ప్రాంతాల బండి లేకపోగా తమ ఊరుకు వెళ్ళే దారిలో కూడ కనుచూపు మేరలో బండి వస్తున్న జాడ ఏమీ కనబడకపోవడంతో ఆమె నిరాశ కోపంగా మారింది.

"ఛ, ఛ, ఏమిటి ఈయన ఉద్దేశ్యం—ఫలానా రోజున ఫలానా ఇంత టైముకి వస్తానని రాశా నాయె!" అని విసుక్కుని టైము చూసుకుంది. తను రాసిన దానికంటె ఒక గంట ఆలస్యంగానే వచ్చింది అక్కడికి! అయినా బండి రాలేదంటే కారణం ?

ఒకానొక పల్లెటూరుకు పోయే రోడ్డు మొగదలలో మెయిన్‌రోడ్డుమీద అందమయిన పదహారేళ్ల అమ్మాయి దిగి తండ్రి బండి పంపలేదని కోప్పడుతూవుంటే పూర్వకాలపు బస్సు కండక్టరయితే జాలిపడి ఆ అమ్మాయి సామానంతా దింపించిపెట్టి దగ్గర్లో తా వెరుగున్న కాఫీ బంకువాడికి జాగ్రత్త అని అప్పగించి ఆ అమ్మడి దగ్గర—బదులుగా చిన్న చిరునవ్వు, వినీవినపడకుండా "థాంక్స్" అన్న 'స' కారం స్వీకరించి ఊహలవిమానం ఎక్కి వెళ్ళిపోయేవాడు. కాని గవర్నమెంటు బస్సు కండక్టరులు అంత సహృదయులుకారు. అథవా కేవలం అందమయిన అమ్మాయికి సాయపడదామని కుర్ర కండక్టరు సరదాపడినా

అతనికి కేటాయించిన టైము ఇలా దారి పాడు గునా దేశసేవ చేసేందుకు సరిపోదు.

అందుచే సదరు కారులో నున్న "కండక్టరు రాముడు" లోపల హృదయం ఎంత విలవిల తన్నుకుంటున్నా—"ఏమండీ, మీరలా టైము, రోడ్డు చూసుకుంటూ నిలబడేముందు మాక్కూడా అవతల రోడ్డు, టైము ఉన్నాయని గ్రహించాలి— మీ సామాను దింపుకోవాలి!" అనేశాడు తెగించి.

అమ్మడికి మాటలు దొరకలేదు. అవమాన భారంతో కళ్లు వర్షించేందుకు సిద్ధపడ్డాయి. కింది పెదవి అదరసాగింది.

బస్సులో నున్న ఒక కుర్రశాల్తీకి కండక్టరు వరస బొత్తిగా నచ్చలేదు. "పోనీ నువ్వే దింపరా దుటయ్యా ?" అన్నాడు గట్టిగా.

అసలు తనే దింపుదా మనుకున్నాడు గాని, వివరయినా నవ్వుతారని మానేశాడు.

కండక్టరు ఆపని నాది కాదండి అని బుకా యిద్దామని సీరియస్‌గా తలెత్తి ఎదురుగా "మా కండక్టరు మీ మిత్రుడు" అన్న మాటలు చూసి, మనస్సులోనే అది రాసినవాడిని తిట్టుకుని లేచి దిగి పైకి ఎక్కాడు, పెట్టె, బెడ్డింగు దింపేందుకు.

స్టేషనులో బంధువులని రైలెక్కించి వస్తున్న రాజశేఖరం, పెట్టె బెడ్డింగు రోడ్డుకి ప్రక్కగా పెట్టుకొని అశోకవృక్షంక్రింద సీతమ్మలా కూర్చున్న అమ్మాయిని చూసి "ఎవరా ?" అని ఆశ్చర్యపోయాడు — దూరంనుంచే .అందుకే ఎద్దుల్ని హుషారుచేసి నిముషంలో రోడ్డుమీదికి వచ్చేసి దగ్గర నుంచి చూశాడు.

అందమయిన కోలముఖం—తన కెదురుగా మెలి కలు తిరిగి తాటితోపులోకి మాయమయిన రోడ్డుని నిశితంగా చూస్తున్న సోగకండ్లు, తీర్చి నట్టున్న ముక్కు, మునిపంటి కింద నలుగుతున్న లిప్‌స్టిక్ వేయని పెదవి—నవనాగరిక వేషధారణ, కుడిచేతికి బంగారుగాజు ఎడంచేతికి వాచి..... "ఎవరా ?"అని కొద్దిసేపు బుర్రకి పని కల్పించాడు. కాని ఆ ఎవరు "ఎవరు ?" గానే ఉండిపోయింది.

పొద్దు క్రుంకవస్తోంది. ఆడపిల్ల, చూస్తూ చూస్తూ ఎలా వదలిపోవడం. పాపం ఒంటరి దయిపోదూ ? అని జాలిపడి "ఎందాకా పోవా లండీ ?" అనడిగాడు సగౌరవంగా.

ఈ ప్రశ్న వేసింది ఎవరా అన్నట్టు గబు క్కున తల తిప్పి చూపు శబ్దం వచ్చినవైపు మళ్లించింది ఇందిర.

ఒక గుడిసె వేసిన ఎద్దుబండి, దాని తాలూకూ ఎడ్లముందు పంచె, చొక్కాలతో ఒకతను కంటికి ఆనారు. ఆమె ముఖం వివాకుంగి

"ఇంత ఆలస్యం అయిందేం ? నువ్వు కొత్తగా పనిలో చేరావా—నిరుడు లేవు !" అంది లేచి ని బడుతూ.

రాజశేఖరం తెల్లబోయాడు. అంతలోనే గ్రహిం చుకుని "మీరు ఎవరి తాలూకు ?" అనడిగాడు.

ఇందిర ఒకసారి అతన్ని పరకాయించి చూసి "కరణంగారి అమ్మాయిని—నువ్వు కొత్త పాలే రువా ?" అంది మళ్లీ—కాబట్టే నన్ను ఎరుగ వన్నట్టుగా.

రాజశేఖరానికి పరిస్థితి పూర్తిగా అర్థమయింది. "బండికోసం ఎదురుచూస్తున్నట్టుంది పాపం— ఎదురుగా బండి కనబడేసరికి తమదే అనుకుంది" అనుకుని "అయితే కరణంగారి కూతురు ఇంత అందమయిందన్నమాట ! చదువుతోంది కాబోలు" అని స్వగతం పలుక్కున్నాడు.

ఆఫ్టరాల్ పాలేరు తన్ని చూస్తూ 'పాలోలకీ' బు వల్లించుకొనడం ఇందిరకి నచ్చలేదు. అందుకనే విసుగ్గా "ఎందు కలా చూస్తూ నిలబడతావు ? సామాను లోపల పెట్టు—తరవాత బండి పైకె త్తితే నే నెక్కుతాను" అంది.

ఒక్కక్షణం ఆలోచించి "అలాగేనండి" అని

51—వ పేజీ చూడండి



# రాగ బంధం

9–వ పేజీ తరువాయి

పెట్టి, బడ్డీంగు ఎత్తి తొట్టిలో పెట్టి "ఎక్కండి" అన్నాడు రాజశేఖరం.

మువ్వలు మోగించుకొంటూ ఎడ్లు పరుగులు తీస్తున్నాయి. జనప కోతలు కూడా అయిపోవడం వలన భూదేవి విశ్రాంతి తీసుకుంటోంది. బళ్లు కట్టి తోలిన ఎరువు పొలాల్లో కుప్పలు కుప్పలుగా కనబడుతుంది.

"భూమికి కూడా టానిక్కులు కావాలన్న మాట" నవ్వుకుంది ఇందిర.

ఇందిర దసరా శలవులకి వచ్చినప్పుడు పొలాలన్నీ పచ్చగా పచ్చిక పరుపుల్లాగా ఉన్నాయి. అప్పటికీ యిప్పటికీ వచ్చిన మార్పుని చూస్తూ "మీ కెంత కట్నుబడి యిస్తారు ?" అంది.

పరధ్యాన్నంగా పొలాల వంక చూస్తూ బండి తోలుతున్న రాజశేఖరం ఈ ప్రశ్నతో తేరుకుని "నాకా—కట్నుబడా ?" అన్నాడు ఆశ్చర్యంగా. అంతలోనే మళ్లీ నవ్వుతూ "ఇస్తారు లెండి—ఇరవై బస్తాలు" అన్నాడు.

"విగామాను వన్నమాట" జాగ్రత్తగా గుర్తుపెట్టుకున్న ఆ మాటని వాడుతున్నందుకు మురిసిపోయింది ఇందిర. పల్లెటూరివాళ్లతో సాధ్యమయినంతవరకు వాళ్ల భాషే మాట్లాడాలని ఆ అమ్మాయి ఉద్దేశం.

"అంతే ననుకోండి—మీరీ మధ్య ఊరు వచ్చినట్టు లేదే ?" అనడిగాడు రాజశేఖరం వెనక్కి తిరిగి ఆమెవైపు చూస్తూ.

"లేదు. ఎప్పుడో దసరా శలవలకి వచ్చి నాలుగు రోజులు ఉండి వెళ్లిపోయాను. చిన్నతనంలోనే అమ్మ పోయింది. అందుకని బస్తీలో మా పిన్నిగారింట్లోనే ఉండి చదువుకుంటున్నాను. ఇప్పుడు పరీక్షలు రాసి వస్తున్నానన్నమాట." విడమర్చి చెప్పి గాలికి ఎగిరి ముఖంతో దోబూచు లాడుతున్న ముంగురులని నిర్దాక్షిణ్యంగా వెనక్కి తోసేసింది.

రాజశేఖరం ప్రాణం గిలగిల లాడింది.

"అయితే అమ్మాయిగారూ—ఇంతకీ మీరేం చదువుతున్నారండీ ?" అనడిగాడు సాధ్యమయినంత అమాయకంగా.

ఫక్కున, పకపక నవ్వేసింది ఇందిర. అసలు పల్లెటూళ్లంటేనే ఆమెకి సదభిప్రాయం లేదు. అందులో వాళ్లకి ప్రతి విషయం కావాలి. చెప్పేదాకా వూరుకోరు. చెపితే అర్థంకాదు. తనెందాకా చదువుతే వీడికెందుకు ? అని నవ్వుతూనే అతన్ని పరిశీలనగా చూసి "పాపం, ముతక బట్టల్లో ఇలా ఉన్నాడు గాని అదే కాలేజీ కుర్రాళ్ళు వేసే డ్రెస్ వేస్తే బ్రహ్మాండంగా ఉంటాడు. అందమయినవాడు. పైగా వాళ్లలో కనబడని ఆరోగ్యం కూడా ఉంది" అనుకుంది అప్రయత్నంగానే.

ఆమె నవ్వు చూసి తన్మయుడయిపోయిన రాజశేఖరం "మరీ అంతలా నవ్వుతే నా బండి ముత్యాల్తో నిండిపోతుందండోయ్ !" అన్నాడు.

గుబుక్కున నవ్వాపేసింది ఇందిర. "ఏమిటి


తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది




గాని ఉద్దేశం—అనతో పరాచికా లాడుతున్నాడు" అని కోపం తెచ్చుకుంది.

"ఇతకీ మీరు నా ప్రశ్నకి సమాధానం చెప్పనే లేదు. మీరు ఏం చదువుతున్నారు ?"

లోపల లెక్క వేసుకుని "పదమూడవ క్లాసు" అంది హేళనగా.

"త్రిగీ కోర్సున్నమాట. ఇంగ్లీషు రాదా మీకు—'పదమూడవ క్లాసు' అంటున్నారు ?" నిండుగా నవ్వేశాడు.

అతని నవ్వు ఆమెకి చాలా బావుంది. అయినా అది తన పాలేరు నవ్వు అన్న విషయం గుర్తు చేసుకుని "నీకు రాదని అలా చెప్పాను" అంది.

ఇంతలో బండి ఊళ్ళోకి వచ్చేసింది. మాటల మధ్యన చీకటి పడిపోవడం కూడా గమనించని ఇందిర ఊరి వీధుల్లో కరెంటు దీపాలు చూసి ఆశ్చర్యపోయింది.

"ఇదేమిటి—కరెంటు కూడా వచ్చేసిందా ?" అని గుండెలమీద చేయి వేసుకుని కళ్ళు పెద్దవి చేసుకుని మరీ ఆశ్చర్యపోయింది. ఆశ్చర్యరసంలో కూడా అమ్మాయిలు ఎంత అందంగా ఉంటారు అనుకున్నాడు రాజశేఖరం.

"అవునండి. మీ యింటికి కూడా కరెంటు పెట్టించారు. ఇక మీ యింటి దగ్గరకు వచ్చే శాము కాబట్టి ఉన్న విషయం చెప్పేస్తాను. నేను మీ పాలేరుని కాను. ఇది మీ బండి కాదు!" అన్నాడు నవ్వుతూ రాజశేఖరం.

తెల్లబోయింది ఇందిర "అయితే .... అయితే" అనేసింది.

"మరేమీలేదు. నేను అంత్రకితం రైలుకు మా బంధువులని ఎక్కించి వస్తూ మీరు ఒంటరిగా సామానుతో రోడ్డుమీద ఉండటం చూశాను. మీ యింటికి కబురు పంపించినా రాత్రి పదకొండుకి గాని చేరుకోరు. అందుకు నా బండిలో 'లిఫ్టు' ఇద్దామనుకుని మీ దగ్గరకు వచ్చాను. మీరేమో నేను మీ పాలేరు ననుకున్నారు. సరే అందులో నష్టమేముందని నేనూ వూరుకున్నాను. క్షమించండి."

ఒక్కసారి ఇందిరకి సిగ్గు వేసింది. తనతన్ని 'నువ్వు' అని సంబోధించడం సామాను బండిలో పెట్టమనడం అన్నీ జ్ఞప్తికి వచ్చి "మీరే నన్ను క్షమించాలి. మిమ్మల్ని చాలా అగౌరవంగా మాట్లాడాను. మీ సహాయానికి చాలా థాంక్స్ !" అంది మెల్లిగా.

"నో, నో, మీవంటివారి కంపెనీ రెండు మైళ్లపాటు నాకు లభింపజేసినందుకు నేనే మీకు థాంక్స్ చెప్పాలి" అని నవ్వేశాడు.

ఇప్పుడతని నవ్వు ఆమె కెంతో బావుంది !

ఇంటిముందు బండి దిగిన కూతుర్ని చూసి సుబ్బారావుగారు ఆశ్చర్యపోయారు— "అదేమిటే ఇందూ! ఉత్తరం ముక్కయినా రాయకుండా దిగబడ్డావు"— అంటూ.

ఇందిరకి కోపం చర్రున వచ్చేసింది.

"చాల్లే నాన్నా—అబద్ధాలు కూడా ఎందుకు? బండి రోడ్డుమీదికి పంపిస్తే మీ పనులు పాడయి పోతాయని మానేసి ! ఇప్పు డీయన లేకపోతే ఎంత ఇబ్బంది పడేదాన్ని ?" అంది బుంగమూతి పెట్టి.

చీకట్లో బండిముందు ఎవరున్నదీ కనబడ

# రాగ బంధం

లేదు సుబ్బారావుగారికి—"ఎవరదీ ?" అన్నా రాయన ఆప్యాయంగా—కూతురికి సాయం చేశా రన్న గౌరవంతో.

"నేనేనండి మావయ్యగారూ—రాజశేఖరాన్ని" అన్నాడు శేఖరం.

చెళ్ళున కొట్టినట్లయింది సుబ్బారావుగారికి. ముఖాన నవ్వు మాయమయింది. అర్థంటుగా కోపం, చిరాకు వులుముకున్నాయి—

"ఏమంత తొందర రొచ్చిందని బుడబుడ లాడుతూ అడ్డమయినవాళ్ల బళ్ళు ఎక్కి వచ్చావు? కబురంపితే పంపించేవాణ్నిగా ! ఊఁ నడు లోప లికి !" కసిరాడు కోపంగా.

ఈ హఠాత్పరిణామానికి తెల్లపోయింది ఇందిర. నిట్టూర్చి బండి కదిలించాడు రాజశేఖరం.

ఇంట్లో కూడా జరిగిన దానికి సాధిస్తుంటే

రాజారావు రాజుగారికి అమ్మినభూమి ఒక చెరువు మధ్యలో ఉందని తెలుసు కున్నాడు; అంతకుముందు తనే ఆ భూమి నెప్పుడూ చూడలేదు కాబట్టి ఏం చెయ్యాలో తోచక తన భాగస్వామి రామారావు గారి సలహా అడిగాడు.

"ఏముందీ, ఒక పడవ కూడా అమ్మితే సరి!" అన్నాడు రామా రావుగారు.

ఎ. వెంకటరత్నం (మద్రాసు)

ఇందిరకి ఒళ్ళు మండిపోయింది "పరాయి మనిషి కన్నకూతురికి సాయం చేశాడని సంతో షించడం పోయి ఆవతల అతను వింటున్నాడన యినా లేకుండా మీరు అలా అనడం నాకేమీ బావుండలేదు నాన్నగారూ ! ఉత్తరం రాశాను కదా అన్న ధైర్యంతో నేను బయల్దేరి వచ్చేశాను. అతను సాయం చేశాడు కాబట్టి బతికిపోయాను. లేకపోతే నా గతి ఏమయేది ? దానికి అతనికి ప్రతి ఫలం మీనుంచి తిట్లా ? "అడ్డమయిన వాళ్ళు" అన్న బిరుదూనా !" అంది రోషంగా.

సుబ్బారావుగారు కూతురు మాటలు విని తాడి ఎత్తున లేచారు. "ఏమిటేవ్ నాకు నీతులు చెప్పొచ్చావ్ ? గుడ్డొచ్చి పిల్లని వెక్కిరించిందిట ! అసలు ఊరి విషయాలునీకేం తెలుసని మాట్లాడు తున్నావు ? .... ప్రతి పనిలోనూ వీడి నాన్న నాకు అడ్డొస్తాడా. ఆస్తి కాస్త ఉందని ! ఇప్పుడీ వెధవ ఒకడు దిగబడ్డాడు ఊళ్ళోకి. నాలుగు

బొల్లి కబుర్లు చెప్పి వదిమిందిని వెంటేసు కున్నాడు. ప్రతి మాటకి ఎదురు, ప్రతి పనికి అడ్డం రావడమే ! .... అటువంటివాడి వెంట నా కూతురు బండిలో వచ్చిందంటే ఇంక ఊళ్ళో నా పరువేం నిలుస్తుంది ! ఆయన్ని మెచ్చుకుని మెడల్స్ ఇవ్వలేదని నీకు కోపమా ! ఆయన రాక పోతే నా గతే మయేది అంటావు పైగా. కాకితో కబురు చేస్తే బండి పంపేవాడిని. అంతగా భయం వేస్తే తిరిగి బస్సెక్కి వచ్చిన దారిన బస్తీకి పోయేదానివి ! వెధవ్వేషాలు వేస్తాడు వెధవ!" సణాయించుకుంటూనే బయటికి వెళ్లిపోయా రాయన.

ఇందిర కండ్లలో నీళ్ళు తిరిగాయి. బుద్ధి తెలి సిన తరువాత తండ్రిచేత యిలా మాట పడటం ఆమె కిదే మొదటిసారి. అదీ తను చేసిన తప్పే మిటో తెలియకుండానే ! .... అసలు తను రాకుండా హాయిగా పిన్నిగా రింట్లోనే ఉండిపోవాలిసింది అను కుని కళ్ళు ఒత్తుకుంటూ కూర్చుంది.

మేనకోడలు వచ్చిందని నడవాలోకి వచ్చిన గంగా భాగీరథి వరలక్ష్మమ్మగారికి ఇందిర ఏడుస్తూ కూర్చోవడం నచ్చలేదు. "ఎందుకే నా తల్లి, శుక్ర వారం పొద్దు ఇంటికి వచ్చి నట్టింట కూర్చుని తిరుబడిగా ఏడుస్తున్నావు ? రేపు తెల్లారగట్లే లేపుతాను ఏదుద్దువుగాని లే, లే. స్నానం చేయి. అయినా వాడు మాత్రం ఏమన్నాడు—తనకి ఆ వెంకట్రామయ్యకి ఉన్న తగాదాల కొద్దీ వాడి కొడుకుతో సరసా లాడుకొంటూ నువ్వు రావడం చూసి వళ్ళు మండింది. మండదూ మరి—నీకు తెలియదు గాని ఊళ్ళో మీ నాన్న మాటకి తిరుగు లేకుండా వేదవాక్కులా ఉండేది. ఈనాటికి ఉద్యోగం చేసి పింఛనీ పుచ్చుకుని ఈ వెంకట్రా మయ్య వచ్చేసరికి అంతా వాడివైపు చేరి వాడికి కొమ్ములు తెప్పించారు. ఏపని తలపెట్టినా అది అలా కాదు బావగారూ—అది చేయవలసిన పద్ధతి అదికాదు బావగారూ అని మొదలెట్టేవాడు. దాంతో మండింది మీ నాన్నకి. కరణం తల్చు కుంటే ఎంతసేపు—దెబ్బకి నాలు గయిదు పొలం తగాయిదాల్లో కోర్టెక్కించి అణగదొక్కేశాడు. కాకపోతే ఏదో కొద్ది ఆస్తి ఉందికదా అని మీ నాన్నని ఎదిరిస్తాడా—మీ నాన్నకున్న ఆస్తిలో వాడిది ఎన్నోవంతు ?"

మేనత్త వల్లించిన దీర్ఘోపన్యాసంతో గత చరిత్ర సూక్ష్మంగా గ్రహించి "అయితే ఈ అబ్బాయి ఆయన కొడుకన్నమాట !" అనుకుని "అత్తయ్యా, ఇంతకీ ఈ అబ్బాయి చేసిన తప్పే మిటో చెప్పావుకాదు" అంది.

"నవ్వుతావే—బస్తీ చదువులు చదివి నవ్వవూ మరి ! మాకు పరువు ప్రతిష్టలు, పలుకుబడి ముఖ్యం" అని విసవిసా వెళ్ళిపోయింది భాగీరథి గారు.

"హమ్మయ్య" అని తనూ లేచింది ఇందిర.

* * *

స్నానం అవీ ముగించుకుని హాల్లోకి వచ్చింది ఇందిర. వరండాలోంచి సూర్య కిరణాలు దూసుకు వచ్చి కడిగి ఎండని తడి గచ్చుమీద పడి రంగు లుగా చిట్లిపోతున్నాయి. తల తుడుచుకుంటూ

వరండాలోకి పోబోయి ఎవరో కొత్త మనిషి మాట వినబడి ఆగింది ఇందిర ....

"పంపుల స్కీముకి ఇరవయి వేలు అవుతుంది. అందులో సగం గవర్నమెంటు యిస్తుంది. మిగిలిన సగం పంచాయితీ, ప్రజలు కలిసి భరించాలిసి ఉంటుంది. మరి మీ ఊళ్లోవాళ్లు ఇస్తారా అయిదువేలు ?" అనడుగుతున్నాడు కొత్తాయన.

ఎవరా యీయన అనుకొంటూ వీధిలోకి చూసింది ఇందిర—జీప్‌కారు కనబడింది ఎదురుగా.

"ఓహో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు కాబోలు !" అనుకుంది.

సుబ్బారావుగారు నిండుగా గలగల నవ్వారు. "అదేమిటండి. నేను చందా ఇవ్వమనడం అది వసూలు కాకపోవడమూనా ! మన మాటకి తిరుగు లేదనుకోండి ఇంతవరకు ! అరేయ్ పోలాయ్, కాఫీ తయారయిందేమో చెల్లాయిగారిని అడిగి రెండు కప్పులు పట్టుకురా."

బ్లాకాయనకి ఏదో జ్ఞాపకం వచ్చినట్టుంది? "అన్నట్టు రాజశేఖరం అనే ఆయన పదిమందిచేత సంతకాలు చేయించి ఈ ఏటి బడ్జెట్టులో మిడిల్ స్కూలు కావాలని ఒక మహజరు పెట్టాడు. ఈ సంవత్సరం మీ ఊరికి ఒక స్కీము వేయ దలిచాం. కాబట్టి మిడిల్ స్కూల్ కావాలో, పంపులు కావాలో తేల్చుకోండి. ఎందుకంటే దేంటికీ చందా లివ్వమంటే ఎవరూ ఇవ్వరు కాబట్టి .... రెడ్డీ! రాజశేఖరంగారి కోసం కబురు చేశావా ?" అని జవానుని అడిగా డాయన.

"అరుగోండి సార్! వస్తున్నారు కూడా !" అన్నాడు సదరు రెడ్డి.

ఆత్రంగా గేటుకేసి చూసింది ఇందిర—

తెల్లని దుస్తులలో ఉన్న రాజశేఖరం "నిన్నటికి ఇవ్వాల్టికి ఎంత భేదం ?" అనుకుంది ఇందిర అతన్నే కన్నార్పకుండా చూస్తూ.

"మార్నింగ్ సార్—టవున్‌కి పోదామని బయల్దేరాను. ఇంతలోనే మీరు వచ్చారని కబురు తెలిసింది. ఇటొచ్చేశాను. నమస్కారం సుబ్బారావుగారు" అన్నాడు నిండుగా నవ్వుతూ.

సుబ్బారావుగారు మాట్లాడకుండా అర్జంటుగా గోళ్లు లెక్కపెట్టుకోసాగారు.

అతనంత గౌరవంగా పలకరిస్తూంటే కనీసం "కూర్చోండి" అనయినా అనకుండా బిగుసుకుని కూర్చున్నందుకు తండ్రిమీద కోపం వచ్చింది ఇందిరకి. వరండాలోకి చూస్తే ఖాళీ కుర్చీ లేదు. గబుక్కున—

"పోలాయ్, ముందు ఇటొచ్చి ఈ కుర్చీ తీసుకెళ్లి అయ్యగారికి వెయ్యి" అంది బిగ్గరగా.

మాట వచ్చినవైపు తల తిప్పి ఇందిరని చూసి నవ్వాడు రాజశేఖరం. ఇందిర సిగ్గుపడిపోయింది.

"ఎందుకులెండి, రెండు చాపలు పంపించండి—నా వెంట ఇంకా వచ్చారు" అన్నాడు ఆమె వంకే చూస్తూ.

అందరూ కూర్చున్నాక ప్రారంభించారు ఆఫీసరుగారు. "మీ ఊరు విషయమే మాట్లాడుతున్నాం. అన్నట్టు మీ రిక్కడికి వచ్చి ఎన్నాళ్లయింది ?"

"సంవత్సరం క్రితం నాన్నగారు రిటైరయి ఇక్కడ వ్యవసాయం మొదలెట్టారు. నేను కూడా ఎం. ఏ. అవంగానే ఒక ఏడు ఇక్కడ ఉందామని."

"మీరు వచ్చాకనే కరెంటు కూడా పడినట్టుంది !" అన్నాడు ఆఫీసరుగారు. చదువుకున్న వాడిని ఆ ఊరులో చూస్తూంటే ఆయనకి ప్రాణం లేచివచ్చినట్టుంది.

"ఆఁ. ఏదోలెండి. పాపం వీళ్లంతా నాకు అండగా నిలిచారు. సుబ్బారావుగారిలాంటి పెద్దల ఆశీర్వాదం ఉంది. అనుకున్న దానికన్న త్వరలో వచ్చేసింది కరెంటు."

సుబ్బారావుగారికి ముళ్లమీద ఉన్నట్టుంది. కరెంటు రావటానికి తను ఏమీ సాయం చేయకపోగా వ్యతిరేకంగా కూడా ఉన్నాడు. ఇప్పుడు రాజశేఖరం కేవలం తన్ని ఎత్తిపొడిచేందుకే ఆమాట అంటున్నాడని కోపంతో ఆయన ముఖం జేవురించింది.

---

ఆఫ్రికాలో (కాంగోవద్ద) ఒక చిన్న పిల్లవాడూ, అతని తల్లీ నుంచుని పైన ఎగురుతున్న విమానం వంక చూస్తున్నారు. (వారిద్దరూ నరమాంసం తినే తెగలోని వారు.) "పెద్ద పురుగు ఎగిరి వెడ్తోంది." అన్నాడు పిల్లవాడు.

"కాని లోపలున్నది మాత్రమే తినగలుగుతాం!" తల్లి సమాధానం ఇచ్చింది.

ఏ. ఎస్. రాజు (హైదరాబాదు)

---

ఇందిరకి ఈ సంభాషణలో చాలా కొత్త విషయాలు తెలిశాయి. అవి రాజశేఖరంపట్ల ఆమె గౌరవాన్ని చాలా రెట్లు పెంచాయి.

"సరే, అసలు విషయానికి వద్దాం. పంపుల స్కీము పెట్టుకుంటాం అంటున్నారు సుబ్బారావుగారు. మీరేమో స్కూలు కావాలంటున్నారు. చెరువులో ఇంజను పెట్టి పంపుల ఏర్పాటు చేసేందుకు మీ ఊరిలో అయిదు వేలు పోగు చేయాలసి ఉంటుంది. బడి పెట్టాలంటే బిల్డింగు దానికి తగ్గ స్థలం ఇవన్నీ చూపించి పైగా కొంత డబ్బు కూడా ఇవ్వాలి" అన్నాడు.

ఒక్కసారి సుబ్బారావుగారివంక చూసి "ఇప్పుడు ఇంచుమించు అందరి ఇళ్లల్లో బావులున్నాయి. మంచినీళ్లకి నాలుగు బావులు వేరే ఉన్నాయి—పంచాయితీవి. అంతగా కావాలంటే ఈ సంవత్సరం ఇంకో రెండు తవ్వించవచ్చు. కాబట్టి పంపులు మరీ అంత ముఖ్యమనుకోను. ఇక స్కూలు విషయం, ఈ రోజుల్లో చదువుకి ప్ర వాళ్లు ఎంత ప్రాముఖ్యత ఇస్తున్నారో అందరి తెలిసిందే ! పిల్లలు ఇక్కడినుంచి బస్తీవె చదువుకోవడం చూడలేక కొన్ని కుటుంబా కేవలం చదువుకోసం బస్తీలో కాపరంపెట్ట తద్వారా ఇక్కడున్నవన్నీ అమ్మేసుకుంటున్నారు అలా బస్తీలో ఉంచే తాహతు లేనివాళ్లు చదువులే మాన్పిస్తున్నారు. బడి పెట్టడంవలన మ ఒక్క ఊరికే కాక చుట్టుపక్కల ఊళ్లకి కూడ సహాయం చేసినవాళ్ల మవుతాం. పైగా ఊర కూడా పెరిగే అవకాశ ముంటుంది. ఏ టన్నిం దృష్ట్యా నా ఉద్దేశ్యం బడి ముఖ్యమని. తరువా పెద్దలు సుబ్బారావుగారి ఇష్టం" అన్నాడ రాజశేఖరం.

అతను చెప్పిన ప్రతిమాటా ఆఫీసరుగారి నచ్చినట్టుంది — అరుగులమీద కూర్చున్న మిగిలి వారిని చూసి 'మీరంతా ఏమంటారు ?' అన్నాడు.

"శేఖరంబాబు చెప్పింది రైటు" అన్నాడొకడు.

"డబ్బెక్కువవుతుంది !" కరణంగారు ఆఖరి ప్రయత్నంగా అన్నారు.

"కానీయండి" అన్నాయి చాలా గొంతులు.

ఆఫీసరుగారుకూడా నవ్వి "బడి చాలా ముఖ్యమని నా అభిప్రాయం కూడా సుబ్బారావుగారూ. మంచినీళ్ల విషయం పైఏటికి చూద్దాం. శేఖరంగారూ తరువాత మీరు ఏం చేద్దామని ? వ్యవసాయంలోనే ఉండిపోతారా ?" అన్నాడు.

"లేదండీ. రేపు కాలేజీలు తెరవగానే జాబ్ కోసం ప్రయత్నిస్తాను. ఎక్కువకాలం ఒక్కచోట ఉంటే బోర్ కొడుతుంది."

"ఇద్దరూ నవ్వారు. లోపల ఇందిర కూడా నవ్వుకుంది. "ఇటువంటివాడిని తను పాలేరు అనుకుంది!"

"వస్తాను మావయ్యగారూ" అని నమస్కారం పెట్టి వెళ్లిపోయాడు రాజశేఖరం. అతనివెంట అక్కడున్న జనం కూడా కదిలిపోయారు.

మంత్రించినట్టు నిలబడిపోయిన ఇందిర తండ్రి మాటలతో ఈ లోకంలో పడింది.

"వీడు నాకు ప్రతిపనిలో అడ్డంపడతాడా ! ఈ గొర్రెలమంద వాడికి వంతపాడటమా ! చవుకలో పోతుందికదా అని పంపులు వేయిద్దామనుకుంటే — ఛ, ఛ, ఎంత అవమానం ? వీడి అంతు తేల్చాలి. కరణం అంటే మజాకా అనుకున్నట్టున్నాడు. పగబడితే పాముని మరచిపోకుండా చేస్తా ..."

ఇంకా వినబడుతున్న ఈ అష్టోత్తరి మధ్య ఒక సందేహం కలిగింది. ఇందిరకి. "మావయ్యగారూ అంటాడు. చుట్టాలు కూడానా .... లేక" సిగ్గుతో నవ్వుకుంది.

"చూశావా, మీ నాన్నని నలుగురిలో ఎంత అవమానం చేశాడో పుండాకోరు ?" అంది మేనత్త ఇందిరతో — ఇప్పటికయినా తెలిసిందా వా డెంత దుర్మార్గుడో అన్నట్టు.

నవ్వొచ్చింది ఇందిరకి. "అతను చేసినదాంట్లో తప్పేముం దత్తయ్యా. అవును పంపులకన్న స్కూలు ముఖ్యంకాదూ. అమాటే ఎవరయినా

"ఆంధ్రసచిత్రవారపత్రిక"లో
ప్రకటనలు మీవ్యాపారాభివృద్ధికి
తోడ్పడుతాయి.

## తరచుగా మూత్రవిసర్జన

చక్కెరతో గాని, చక్కెర లేకుండా గాని తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్ల చేయడమే కాకుండా ఈవ్యాధి, తనబంధంలో చిక్కినవారిని ఆరోజు కారోజు మృత్యువుకు ఆపన్నునిచేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిచ్చగించకుండుట, నడుములో నొప్పి, చూపుమాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు ఎండుట, దురదలు, కాళ్ళలో పగుళ్ళు, తూకం తగ్గడం, శరీరమంతా పొట్లు, కీళ్ళ నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, ఇట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు ఎన్నో సంభవింపవచ్చును.

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి అనేక వేలమంది తమబాధలనుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి. "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద ప్రాచీన యూనాని వైద్యవిధానం ప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల,స్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. "అమిత దాహము, మూత్రంలో చక్కెర తగ్గి పలుమారు మూత్ర విసర్జనచేయుఅవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణయగును. కొద్ది రోజులలోనే మీకు సగానికి పైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై ఇదివరకటికంటే ఎక్కువ రకాల ఆహారపదార్థములు తినవచ్చును. వివరములుగల ఇంగ్లీషుకరపత్రములు అడిగినవారికిఉచితముగా పంపబడును. 50 బిళ్ళలఖరీదు రు.6-75న.పై. మాత్రమే. పోస్టేజినిమిత్తం రు. 1-6 న. పై. అదనం. (ఒకేసారి రెండు, అంతకుపైగా సీసాలను తీసికొన్నచో పోస్టేజి ఉచితం.)

(SELLING AGENTS)
Barrys Commercial Corporation
(A. P. W)
27/A, Dhurumtollah Street
CALCUTTA-13.

# రాగ బంధం

అంటారు. బడి లేకపోబట్టిగా నేను చిన్నతనం నుంచి పిన్నిగారింట్లో ఉంది!"

ఆశ్చర్యపడిపోయింది మేనత్త భాగీరథిగారు. "హరినీ, కలికాలం! పరాయివాడొచ్చి తండ్రిని నలుగురిలో పట్టుకుని కాదంటే బాగానే ఉందన్న మాట!"

"సరేగాని అత్తయ్యా, వాళ్ళు మనకి బంధువులు కూడానా?"

"ఆ, వచ్చినకొత్తల్లో మీ నాన్నే వరసలు తిరగేసి చుట్టరికం కలిపాడు. 'మామయ్యా' అని పిలిపించుకుని మురిసిపోయాడు. ఇంకా ఏమేమో అనుకున్నాడులే! చివరికి తండ్రీ, కొడుకు కలిసి ఊరందరినీ చేరదీసి పాములై కూర్చున్నారు. ఆస్తి ఉన్నవాడిని చూస్తే ఎవరికయినా కన్నెర్రేగామరి!"

ఏదో ఆలోచించుకుంటూ తన గదిలోకి పోయి పరుపుమీద బోర్లా పడుకుంది ఇందిర.

చిన్నతనంనుంచి పల్లెటూరిలో పెరిగినవాళ్ళయితే అక్కడివాళ్ళతో స్నేహం అయి పెద్దయాకకూడా కాలం బాగానే గడుస్తుంది. కాని అక్కడివాళ్ళతో అట్టే పరిచయంలేనివాళ్ళు పల్లెటూళ్ళల్లో కొన్ని గంటలకన్న ఎక్కువ ఉండలేరు. అందునా బస్తీలోని చైతన్యానికి అలవాటు పడినవారికి నిమ్మకి నీరెత్తినట్లుండే పల్లెవాతావరణంలో నీళ్ళనుంచి తీసిన చేపలాగా ఉంటుంది.

ఇందిర పరిస్థితి సరిగా అలాగే ఉంది. చిన్నతనంలోనే తల్లి పోవడంవలన పినతల్లిగారింటి దగ్గర పెరిగింది. చదువుకూడా వాళ్ళింటి దగ్గరే చదువుకుంటోంది. అందువలన స్వగ్రామంలో ఎవరితోనూ పరిచయంలేదు. పైగా తండ్రికి కూతురంటే పంచప్రాణాలేగాని ఆమెతో మాట్లాడే వ్యవధానం కూడా ఉండదాయనకి.

వచ్చిన వారంరోజులపాటు వెంట తెచ్చుకున్న శవసాహిత్యం (డిటెక్టివ్) తో పొద్దుబుచ్చింది. చివరికి అవికూడా విసుగుబుట్టాయి.

"అతను కాసేపు వచ్చి మాట్లాడితే బావుండును" అనుకుంది కాసేపు. "పోనీ, నేనే వాళ్ళింటికి వెడితే! .... అమ్మో నాన్న చంపేయడూ — వెధవ పల్లెటూళ్ళు, ఉన్న యిళ్ళు కాసిని అందులో నాగరికత ఉన్నవాళ్ళు బహు కొద్దిమంది — వాళ్ళ మధ్య పార్టీలు, కక్షలు" విసుగ్గా చెప్పులేసుకొని వీధిలోకి వచ్చింది.

సూర్యుడు ఇంకా ప్రతాపం వెలిగిస్తూనే ఉన్నాడు. టైము చూసుకుంది—మూడయింది" "అలా కొబ్బరితోటలోకి వెడితే నాలుగు కాయలు తినవచ్చుగా" అనుకొని అటువైపుకి దారితీసింది. ఊరు దాటి పొలాల్లోకి వచ్చేసింది.

పిల్లకాలవల మీదుగా వస్తున్న చల్లగాలి మనస్సుకి హాయికలిగిస్తోంది. గాలికి ఎగిరిపోతున్న పమిటచెంగుని గట్టిగా రొంటిన దోపుకొని కనబడుతున్న కొబ్బరితోటకేసి నడక సాగించింది.

ఇంతలో వెనక నుంచి 'ఇందిరా' అన్న పిలుపు వినబడి గబుక్కున వెనక్కు తిరిగింది.

"అతను!"

మనస్సు ఆమెకి తెలియకుండానే ఆనందపడింది. "అయినా, వినబడింది [illegible] ఉంది ...." అనుకుని వినబడనట్టుగా మళ్ళీ నడక సాగించింది—చెవులు గాలికి అప్పజెప్పి.

"ఇం .... దూ."

నిస్సందేహంగా ఆడ గొంతే. వెనక్కి తిరిగింది. రాజశేఖరం వెనకగా దాక్కున్న జానకి కనబడింది.

ఆత్మీయురాల్ని చూసినంతగా సంబరపడిపోయింది ఇందిర. గబగబ వాళ్ళ కెదురువెళ్ళి "ఎప్పుడొచ్చావు జానీ" అంది స్నేహితురాలి రెండు బుజాలు పట్టుకుని.

చిలిపిగా ఇందిర వంకకి చూసి "అచ్చం కోతలకి పోతున్నదానిలాగా ఉన్నావు" అంటూ ఆమె రొంటిన దోపుకున్న పమిటచెరుగుని లాగి గాలికి ఎగరేసి "ఇవ్వాళా" అంది జానకి.

"ఈ ఊళ్ళో బంధువు లున్నారా?" అని అడిగి ఇద్దరికీ కొంచెం ఎడంగా నిలబడిన రాజశేఖరం వైపు చూసింది ఇందిర. అంతలోనే ఆమె కొక ఆలోచన వచ్చి తెల్లబోయింది!

"ఈయన్ని ఎరుగున్నా వనుకుంటా. రాజశేఖరం ఎం. ఏ .... మిస్ ఇందిర బి. ఎస్సి. మొదటి ఏడు" ఇద్దర్నీ పరిచయంచేయబోయింది జానకి.

రాజశేఖరం నవ్వాడు. "ఒక్క ఊళ్ళో వాళ్ళం— మాకు ఒకరు పరిచయాలు చేయాలా? ఏమంటావు ఇందిరా?"

ఇందిరకు ఖంగారు తగ్గలా "ఈయన నీ కేమవుతారు?" అంది మెల్లిగా.

"వీడు మా అన్నయ్య. పిన్నిగా రబ్బాయి!"

తన ఖంగారుకి సిగ్గుపడింది ఇందిర.

రాజశేఖరం "రండి అలా ముగ్గురం కలిసి కొబ్బరితోటలోకి వెడదాం" అంటూ ఇద్దరినీ వెంటేసుకుని బయల్దేరాడు.

జానకీ, ఇందిర అతనికి వెనగ్గా నడుస్తూ ఏవేవో విషయాలు మాట్లాడుకోసాగారు. తనకీ అతనికీ పరిచయం ఎలా అయిందీ చెప్పింది ఇందిర. ఇద్దరూ నవ్వుకున్నారు.

"ఇద్దరు ఆడవాళ్ళు కలుసుకుంటే మాటలకన్న ఎక్కువగా ఏడవడంగాని, నవ్వడంగాని చేస్తారు అన్నాడు మా మిత్రుడు. అది నిజం అని ఈనాడు తెలిసింది. ఇవతల నే నొకడిని ఉన్నానని మరిచిపోతే ఎలా—నాతోకూడా మాట్లాడండి" అన్నాడు రాజశేఖరం వెనక్కి తిరిగి.

వాళ్ళనిద్దరినీ కొబ్బరిచెట్టునీడలో కూర్చోపెట్టి "నేను వెళ్ళి కొబ్బరికాయలు నాలుగు పట్టించుకొస్తాను" అని వెళ్ళిపోయాడు తాను.

అతన్ని కొంతదూరం పోనిచ్చి "సరేగాని ఇందూ, మా అన్నయ్య నీకు శత్రుపక్షంవాడుటగా!" అంది జానకి నవ్వుతూ.

ఆ ప్రశ్నకి ఇందిర తెల్లపోయింది. "ఆయనే అన్నారా?" అంది మెల్లిగా.

"ఆఁ, ఏదో మాటవరసకి అన్నాడులే — "సుబ్బారావుగారు మమ్మల్ని అనవసరంగా అపార్థం చేసుకుని మేమంటే మండిపడతారు! అందుకే ఒకొక్కసారి కుళ్ళిపోతున్న ఈ పల్లెటూరి వాతావరణంనుంచి దూరంగా పోదా మనిపిస్తుంటుంది" అని. ఇంతకీ నీక్కూడా అటువంటి కోపం ఏమయినా ఉందా?"

"పెద్దవాళ్ళు పోట్లాడుకుంటే అందులో మనకి సంబంధ మెందుకే జానకీ! అందులోనూ చదువుకున్నవాళ్ళం!" అంది ఇందిర.

ఇంతలో కొబ్బరిబొండాలు తట్టలో పెట్టించుకుని వచ్చాడు రాజశేఖరం. "అమ్మాయిలూ మీ ఓపిక—ఎవ రెన్ని తినగలరో పందెం!" అన్నాడు హుషారుగా.

"మే మిద్దరం ఒకటి మీ రొక్కరూ ఒకటి!" అంది ఇందిర నవ్వి.

ఆమె అన్నమాట అతన్ని ఆశ్చర్యపరిచింది. తనపట్ల ఎటువంటి వ్యతిరిక్తత లేనట్టు అన్న మాటలతో అతనికి ఏదో బరువు దింపినట్లయి మనస్సు తేలికపడింది.

అందుకే నవ్వి "భలేవారే—వెనకటికి కేరళలో ఎవడో నీలాంటివాడే ఆకలిపోయి పంచదార తెగ తిని ఠారున వచ్చాట్ట" అన్నాడు.

"ఛ, ఛ, శుభమా అని అవేం మాటలు బాబూ' అంది ఇందిర చిరుకోపంతో.

జానకి స్నేహితురాలివంకచూసి కనుబొమ లెగరేసి నవ్వింది.

అందరూ ఎదురుగా ఉన్న ఆహారం మీద కాసేపు విరుచుకుపడ్డారు. తరువాత సంభాషణలోకి దిగి అలా అలా షికారు చేసి ఆ ఊళ్ళో పొద్దు పోవడం అన్న శీర్షికని చేరుకున్నారు.

"అవునే ఇందూ నీ కెలా పొద్దుపోతోంది ఈ ఊళ్ళో! మా అన్నయ్య మధ్యాహ్నం కాసేపు నిద్ర పోతేనే నాకు పిచ్చెత్తిపోయిన ట్లయింది" అడిగింది జానకి ఆశ్చర్యంగా.

"మొన్న వస్తూ పెట్టెడు శవాలు ఇంగ్లీషువి, తెలుగువి తెచ్చుకున్నాను" అని నవ్వి రాజశేఖరం తెల్లముఖం వేయడం గ్రహించి "మరేమీలేదులెండి. డిటెక్టివునవలలన్నమాట" అంది.

అతను కూడా నవ్వేశాడు. "నేను కూడా ఇంగ్లీషువి కొన్ని నవలలు చదివాను. తరువాత ఉబుసుపోకకి ఒకరోజున తెలుగుది ఒకటి చదివితే రెండు మూడు పెర్రీమాసన్ నావల్స్ చదివి రాశా డనిపించింది."

ఇందిర తెలుగు సాహిత్యాన్ని—అదేదయినా కానీయండి—ఏమయినా అంటే వూరుకోదు. అందుకని వెంటనే "మీరేదో చవకబారు నవలలు చదివి ఉంటారు. కనీసం ముగ్గురయినా మంచి రచయిత లున్నారు డిటెక్టివ్‌సాహిత్యం రాసేవారిలో. వాళ్ల రచనలు......"

మధ్యలోనే ఆపేసింది జానకి. "చిట్టితల్లీ నువ్వు శవాల్లోకి పోయావంటే ఇప్పట్లో వెనక్కి రావు కాని మరేదయినా మాట్లాడు."

"ఇంగ్లీషు భాషాజ్ఞానం అభివృద్ధి పొందాలంటే ఈ డిటెక్టివ్ నవలలు చదివి ప్రయోజనం లేకపోగా కొన్ని పడికట్టు వాడుక మాటలు మాత్రం మన్ని వదలవు. కథ విలువ కోసం హార్డీ, మామ్, టాల్‌స్టాయి—కేవలం సన్నివేశం కోసి హాస్యం కావాలంటే వోడ్‌హవుస్ రొమాన్సుకి కోలా......"

"వచ్చాంరా బాబూ! శవాల మధ్య నుంచి అవిడ్ని బయటికి తెచ్చేసరికి ఈయన సారస్వతంలోకి పోతున్నాడు. జమునని గురించో, మాలా సిన్హాని గురించో హీనపక్షం అనూప్‌కుమార్‌ని గురించయినా మాట్లాడండర్రా, లేకపోతే నేను వెళ్ళిపోతాను" అంటూ లేవబోయింది జానకి.

చేయి పుచ్చుకు వెనక్కి లాగి కూర్చో పెట్టాడు రాజశేఖరం. అక్కడి నుంచి బొంబాయి, మద్రాసుల మధ్య సరదాగా పరుగెత్తింది సంభాషణ.

దీపాలు పెట్టేవరకు అలాగే కబుర్లు చెప్పుకుంటూ కూర్చుని అప్పుడు బయల్దేరారు పూరి చేసి. విడిపోయేముందు చేయి నొక్కుతూ "రేపు మా అన్నయ్యగా రింటికి రా భోజనానికి .... మేమే మీ యింటికి వద్దాంగాని, తెలుసుగా. రేపు తప్పకుండా రావాలి" అంది జానకి.

అలాగేనని చెప్పి బయల్దేరింది. తోటలో గడిపిన ఆ సాయంత్రం ఆమె కెంతో మధురంగా తోచి జరిగిన సంభాషణ నెమరు వేసుకుంటూ ఇంట్లోకి వెళ్లింది.

"ఏమిటే! మరీ తెగించిన దానిలా తయారయావు? వాడితో నిన్న కలిసి వచ్చినందుకే మీ నాన్న మండిపడ్డాడు కదా, ఇవాళ కొబ్బరితోటలో కలుసుకున్నావా ? వాడు వింటే ఏమయినా ఉందా!" నోరు నొక్కుకుంది మేనత్త.

మొదట తెల్లబోయింది ఇందిర. అంతలోనే ఏదో తెలియని ఆవేశంతో "అవును కలుసుకున్నాను. రేపు వాళ్లింటికి వెడుతున్నాను. సరా" అని రివ్వున గదిలోకి వెళ్లిపోయింది.

స్తంభించిపోయింది గంగాభాగీరథి వరలక్ష్మమ్మ గారు.

మర్నాడు భోజనా లయేదాకా ఇందిరకి ముళ్ల మీద ఉన్నట్లుంది. ఏమీ చదవ బుద్ధికాలేదు. ఏపనీ చేయ బుద్ధికాలేదు. నాలుగు మెతుకులు నోట్లో వేసుకుని దొడ్డిదారిన బయల్దేరింది పని చేసే పిల్లని వెంటేసుకుని. తీరా బయటికి వచ్చాక దారిలో రకరకాల అనుమానాలు రాసాగాయి. రాజశేఖరంకి, జానకికి తను వాళ్లింటికి రావడంలో అభ్యంతరం లేకపోవచ్చు. ఇష్టమూ ఉండి ఉండచ్చు. కాని వాళ్ల పెద్దవాళ్లు కూడా అటువంటివాళ్లే నన్న నమ్మకం ఏముంది ? "మా యింటికి ఎందుకు వచ్చావు ?" అని అవమానిస్తే.

భయపడిపోయింది ఇందిర. మళ్లీ తన అర్థంలేని అనుమానాలకి తనే నవ్వుకుంది. "అటువంటివాళ్లయితే జానకి రమ్మనమని ఎందు కంటుంది ? అతడు దాన్ని ఎందుకు బలపరుస్తాడు. తను వాళ్లని రమ్మని అనగలిగిందా ? కాబట్టి వాళ్ల పెద్దవాళ్లు నాన్నలాంటివాళ్లు కాదన్నమాట !

"హలో ఇందూ — ఇంకా రాలేదేమా అని ఇంటిల్లిపాదీ ఎదురుచూస్తున్నాం. రా, రా, ఈవిడ మా పిన్ని. బాబాయి పొలం వెళ్లారు. సరే ఈయన గారు తెలుసు ననుకుంటా !"

అందరూ నవ్వారు. ఇందిర ఆవిడికి నమస్కారం పెట్టింది.

"రామ్మా ఇందిరా, నీకూ్కడా మామీద కోపమేమోనని భయపడ్డాను. బంగారుతల్లివి — నిన్ను చూడటం ఇదే మొదటిసారి నాకు" అంటూ లోపలికి తీసుకెళ్లింది రాజశేఖరం తల్లి సరస్వతమ్మ గారు.

వాళ్ల ఆదరణ ఇందిరని ముగ్ధురాల్ని చేసే

ఇంటిల్లిపాదికి ఆనందం చేకూర్చే
ఆంధ్రసచిత్రవారపత్రిక
తప్పక చదవండి!

గృహములో వాడదగు సినిమా ప్రొజెక్టరుకు ఆర్డరు యివ్వండి




ఆనందదాయకమైన వినోద కాలక్షేపం, అద్భుతములు, సాహసములు మీఇంట్లోనే మా ప్రొజెక్టర్‌తో చూడవచ్చును. టార్చితో గాని లేక ఏ.సి/డి.సి ఎలెక్ట్రిసిటీతో పని చేయించవచ్చును. 35 ఎం. ఎం. ఫిలింవాడవచ్చు. సినిమావలె చిత్రములు తమంతటతామే వివిధ రంగులలో కదలుచుండను. ఖరీదు: రు 15/-ే 40' ఫిలిం & 4'×3' స్క్రీను & ఇన్‌స్ట్రక్షన్ పుస్తకం ఉచితం. పోస్టేజిరు4-50 డీలక్స్‌స్పెషల్ రు25; 60' ఫిలిం, స్క్రీను & ఇన్‌స్ట్రక్షన్ పుస్తకము ఉచితం. పోస్టేజి రు. 5/—పూర్తితృప్తిలేనిచో డబ్బు వాపసు. కొద్దిస్టాకు వున్నది. నేడే ఆర్డరు పంపండి.

HollywoodCinemaCorpn(Regd)
(WAM), 2194, Kalyanpura.
Delhi-6.





## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్‌ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.



## ఆంధ్రా కాఫీ రకములు

గోల్డెన్ బ్లెండు — హోటల్సు బ్లెండు

పాప్యులర్ బ్లెండు — రెడ్ లేబుల్ కాఫీ




హెడ్డాఫీసు:- గుంటూరు - 2.

బ్రాంచీలు:- పట్నంబజారు, బ్రాడీపేట (గుంటూరు)

బాపట్ల, సత్తెనపల్లి, నర్సరావుపేట & హైదరాబాద్-20.


సింది. ఎవరో ఆత్మీయులు మధ్యకి వచ్చిన ట్లనిపించింది ఆమె మనస్సుకి.

"ఏరా రాజా, ఆ అమ్మాయి అంత ధైర్యంగా వస్తే నువ్వు సిగ్గుపడుతున్నావా ఏమిటి అలా బిగుసుకుపోయావు" నవ్వుతూ అడిగింది కొడుకుని ఆవిడ.

రేడియో 'ట్యూన్' చేయడంలో నిమగ్నుడయిపోయిన రాజశేఖరం ఫక్కున నవ్వి "సరేలే, ఆవిడగారిని ఈ వూరు తెచ్చిం దెవరో ఆవిడ్నే అడుగు" అన్నాడు.

నవ్వుతూ తల వంచుకుంది ఇందిర.

సరస్వతమ్మగారు ఎంతో ముచ్చట పడిపోయింది.

రేడియోలో క్రికెట్ రన్నింగ్ కామెంటరీ పెట్టి నలుగురూ కాస్సేపు కారమ్స్ బోర్డు, కాసేపు చతుర్ముఖ పారాయణం ఆడారు. మధ్యాహ్నం కాఫీ, టిఫిన్ కూడా వాళ్ళింటిలోనే కానిచ్చి సాయంత్రం చీకటిపడ్డాక ఇల్లు చేరుకుంది ఇందిర.

వరండాలో పులి లాగా కూర్చునిఉన్న తండ్రిని చూశాకగాని తను ఉదయాన్ననగా ఇల్లు వదిలి పోయానన్న విషయం గుర్తుకు రాలేదు. అప్పుడు ఖంగారుపడింది ఇందిర — తండ్రి అడుగుతే ఏం చెప్పాలా అని. కాని ఆయన ఏమీ మాట్లాడకపోవడంతో కొత్త ధైర్యం పుంజుకుంది. కొత్త ఆలోచనలు రాసాగాయి.

ఈ రకంగా పదిహేను రోజులు గడిచిపోయాయి. ఈ కాలంలో తండ్రి తను వాళ్ళ ఇంటికి వెళ్ళటం విషయం ఏమీ అడగకపోవడం ఇందిరకీ ఆశ్చర్యంగానే ఉంది. ఒకవిధమైన మొండి ధైర్యం కూడా వచ్చింది. ఆలోచించుకునేందుకు టైము బాగా ఉండటంవలన ఆయన అడిగితే ఠపీమని చెప్పేందుకు సరైన సమాధానం కూడా అట్టే పెట్టుకొంది.

ఎదురుచూస్తున్న ముహూర్తం రానే వచ్చింది.

"నువ్వు వాళ్ళింటికి వెళ్ళటం — వాడితో తిరగడం నాకేమీ బావుండలేదు. ఊరుకుంటున్నాను కదా అని మరీ రెచ్చిపోతున్నావు" అన్నారొకరోజున సుబ్బారావుగారు గంభీరంగా.

ఇందిర చలించలేదు. "ఈ ఊళ్లో నాకు ఒంటరిగా ఉండాలంటే ఏమీ తోచదు నాన్నా — వాళ్లింటిలో మా క్లాసుమేటు జానకి ఉంది. వాళ్ళంతా సరదాగా మాట్లాడతారు. అలా వాళ్ళు మాట్లాడుతున్నారు కనకనే నే నివ్వాళ్ళ ఉండగలిగాను. లేకపోతే ఏనాడో తోచక పిన్నిగారింటికి పారిపోయి ఉండేదాన్ని" అంది తాపీగా.

సుబ్బారావుగారి నోరు మూత పడిపోయింది.

ఆయన భార్యని అమితంగా ప్రేమించాడు. ఆవిడ పోయాక లోకం అంధకారమయంగా కనపడిం దాయనకి. ఆ నైరాశ్యంలో కాంతి కిరణంలా మిగిలిన కూతుర్ని చూసుకుని తన ప్రేమ అంతా ఇందిరవైపు మళ్ళించా రాయన. ఇందిర ఇంటిలో తిరుగుతుంటే ఆయనకి ఎక్కడలేని ఆనందం. ఆయన కంటివెలుగు ఆమే! "నా తల్లి వస్తే

ఇంటికి విందుదినం వచ్చినట్లుంటుంది" అనుకుంటా డాయన.

కాని కూతుర్ని కలవటానికి రమ్మంటే తోచదన్న వంకతో ఎగ్గొట్టేసి పిన్నిగారింటిలోనే ఉండిపోవడం ఆయన్ని అమితంగా బాధించేది. అథవా వచ్చినా రెండు రోజులుండి వెళ్ళిపోయేది. అటువంటిది ఈ సారి నెల అవస్తోంది వచ్చి. తనకి ఇందిర ఇంట్లో తిరుగుతేనే చాలు. కాని ఆమె చేస్తున్న పని మాత్రం నచ్చలేదు. అయినా అందుకు అభ్యంతరపెడితే .... ఆలోచించలేకపోయా డాయన.

మంచంమీద పడుకుని తండ్రిని తలుచుకుని జాలిపడింది ఇందిర.

"వచ్చి నెల్లాళ్ళయింది. ఇక నే వెళ్ళాలి" అని బయల్దేరిన జానకిని రాజశేఖరంతో బాటు స్టేషనుకి వెళ్ళి బండి ఎక్కించింది ఇందిర. ఇద్దరూ కలిసి ప్లాటుఫారంమీద నిలబడితే అంది జానకి. "మీ రిద్దరూ కలిసి ఇ న్నిలా సాగనంపుతూంటే ఎంత ముచ్చటగా ఉందని ఇందూ' అని నవ్వింది.

"పోనే పాడు మాటలు నువ్వూను" చిరుకోపం చూపించింది ఇందిర.

"నిజమే ఇందిరా—ఆరోజు రావాలని మనసారా కోరుకుంటున్నాను నీకు తెలుసా— ఈ నెల్లాళ్ళ నా ప్రయత్నం కూడా అదే" అంది ఈ సారి సీరియస్‌గా.

ఇందిర ఏమీ మాట్లాడకుండా ప్లాట్‌ఫారం చివరగా నిలబడి స్టేషన్‌మాస్టరుతో మాట్లాడుతున్న రాజశేఖరంవైపు చూసింది. వాళ్ళ వెనకగా రైలు పొగ కనబడితే "బండి వస్తోంది జానకీ" అంది.

తిరిగి వచ్చేప్పుడు ఏమీ మాట్లాడలేకపోయింది ఇందిర. ఆమె మనస్సులో జానకి అన్న మాటలు వినబడుతున్నాయి.

"జానకి వెళ్ళిపోయిందన్న దిగులా ఇందిరా, మాట్లాడకుండా కూర్చున్నావు. ఇంకొక్క వారంలో నీకూ కాలేజీ తెరుస్తారుగా !"

అతనివంక చూసి తల దించేసుకుంది ఇందిర. కాసేపాగి "మీరు ఈ ఏడు కూడా వ్యవసాయంలోనే ఉండిపోతారా ?" అనడిగింది మెల్లగా.

కాస్సేపు ఏమీ మాట్లాడలేదు శేఖరం. చివరికి "లేదు ఇందిరా—ఈ నెలన్నర నుంచి మన ముగ్గురం కలిసి సరదాగా గడిపాక మళ్ళీ నేను ఒంటరిగా ఈ ఊళ్ళో ఉండటం కష్టం. అందుకే ఉద్యోగం కోసరం ప్రయత్నిస్తున్నాను"

బండి ఊళ్ళో వచ్చేసింది.

"అరుగో మీ నాన్నగారు రావిచెట్టుకింద మీటింగులో కూర్చున్నారు మనిద్దరం యిలా వస్తుంటే వాళ్ళందరికీ అదే చర్చనీయాంశం అవుతుంది. అది మీ నాన్నగారికి కష్టం కలిగిస్తుంది."

"పోనీయండి .... ఒకరి విమర్శకి నే నెప్పుడూ భయపడను !"

"అదికాదు మనం .... కలిసి స్టేషనుకి వెళ్ళకుండా ఉండాలిసింది. వెళ్ళేప్పుడు ముగ్గురం ఉన్నాం కాని రావడం మన మిద్దరమే. పల్లెటూళ్ళలో ...." నానేశాడు.



ఆంధ్రకు ఏజెంట్లు: అక్రెడిటెడ్ ఏజెన్సీస్, విజయవాడ-1.
—NVKR



# బహుమతి రు. 350

# చరిత్రాత్మక నవలల పోటీ

15–11–1961 నాడు ముగిసిన ఈ పోటీకి వచ్చిన నవలలో ఒకటి కూడా బహుమతి పొందలేకపోయినది. అందుచేత ఈ పోటీ గడువు 31–3–1962 వరకూ పొడిగిస్తున్నాము.

## నిబంధనలు


- రచనలు అరఠావు కాగితాలకు ఒక వైపునే వ్రాసిఉండాలి. 250 పేజీలు మించకూడదు.
- ఇతివృత్తం ఆంధ్రదేశ చరిత్రకు సంబంధించినదై స్థూలంగా యదార్థమైన దవాలి.
- రచనలు త్రిప్పి పంపగోరువారు తగిన తపాలా బిళ్లలు జతపరచాలి.
- తుదినిర్ణయం సంపాదకులదే. ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు. వ్రాత ప్రతులు 31–3–1962 లోగా మా కార్యాలయం చేరాలి.




జామ్-బక్
శమనపర్చి మాన్పును!

మీరు జామ్-బక్‌ను వాడితే తరువాత మంట పెట్టదు. ఎందుకనగా, దానిలో ఎన్నబడిన మూలికా అంటువిరోధక ఓషధులు గలవు. చర్మవాపులకు, తలగడ్డి వాట్లు నొప్పులకు, లోక ప్రసిద్ధమైన జామ్-బక్‌ను వాడండి. అయింట్‌మెంటు జామ్-బక్‌లో మీకు తక్షణ శమనము గలుగును. దీనిలో ఎంతో క్రొవ్వులు మూనెలు లేవని గ్యారంటీ చేయబడినది.

Zam-Buk


జామ్-బక
మూలికా బామ్

ఇది మందుల వ్యాపారులందరివద్దను దొరకును.
సి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి.

సోల్ ఏజంట్లు: దాదా & కంపెనీ
86, నైనప్పనాయక వీధి, మద్రాసు-3

నెలకు రూ. 200 సంపాదించండి

ఎలెక్ట్రిక్ మరియు రేడియో గైడ్–200 చిత్రాలతో–రేడియోను రూ. 15 తో తయారు చేసుకొనడానికీ లేక మరామతులు చేయడానికీ ఈ చిత్రాలు తోడ్పడుతాయి. ఇదిగాక ఎలెక్ట్రిక్ మెకానిజం, వైరింగ్ వగైరాలు నేర్చుకోవచ్చు. వెల రూ. 6/- టైలరింగ్–కటింగ్ రూ. 4–ఫోటోగ్రఫీ రూ. 3. పోస్టేజి రూ. 1. ప్రతి పుస్తకం పైనా అదనం.

ILFA BOOK DEPOT (AD—1)
Rafat Ganj, Aligarh (U.P.)

RATNAM'S N-OIL

అంగనరములు బలహీనతి చెంది, చిన్న దినచో తిరిగి యథాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి కలది. 1 సీసా రూ. 10 లు వి. పి. 1–4–0 కావలసినవారు ముందుగా 1–4–0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25–0–0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
ములక పేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైదరాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)


# రాగబంధం

ఇందిరకి కోపం వచ్చింది. "పశ్చాత్తాపపడుతున్నా రన్నమాట నన్ను తీసుకు వెళ్లినందుకు. మీ రింత పిరికివా రనుకోలేదు." అంది విసురుగా.

"నా ఉద్దేశం అదికా దిందిరా. అనవసరంగా వూహాగానాలకి అవకాశం ఇవ్వడ మెందుకని."

"అనవసరంగా నన్నమాట! సరే బండి ఆపండి—మా యిల్లు వచ్చింది" అని ఛెంగున దూకి ఇంట్లోకి వెళి పోయింది.

చివరిలో రాజశేఖరంతో తన్న మాటలు మననం చేసుకుని బాధపడింది ఇందిర లోపలికి వెళ్లిన తరువాత. "ఎందుకు తను అంతలో కోప్పడి పోయింది అతనిమీద. "మీరింత పిరికివా రనుకోలేదు" అంది తను. కాని సరిగా ఆలోచిస్తే అతను చెప్పిందే రైటనిపిస్తుంది కూడా. ఏమనుకున్నాడో ఏమో పాపం—రేపు సాయంత్రం కలుసుకుని క్షమాపణ చెప్పుకోవాలి" అని సమాధాన పరుచుకుంది మనస్సుని.

గడుస్తున్న క్షణం మాత్రం మనది. గడవబోయేది ఎలా ఉంటుందో చెప్పలేం. కాని అనుక్షణం ఆ విషయాన్ని విస్మరించి చేయబోయే పనులను గురించి ఊహాగానాలు చేస్తుంటాం. భవిష్యత్తుమీద ఆ 'ఆశ' లేకపోతే జీవితమే నిస్సారంగా అగుపడుతుంది.

తండ్రి వచ్చి అత్తయ్యతో వంట గదిలో మాట్లాడుతున్న మాటలు మెల్లిగా వినబడుతూంటే జాగ్రత్తగా వినసాగింది ఇందిర.

"ప్రతి వెధవ అనేవాడే— ఏదో కరణంగారు పరువు కోసం పాకులాడుతాడు కాని కూతురు చూడండి. అప్పుడే సంబంధం కలిపేస్తోంది" అని. అన్నారంటే అనరూ మరి—పరాయి మగాడితో బండిలో వయస్సులో ఉన్న ఆడపిల్ల ప్రయాణం చేసిందంటే—!"

తరువాత మేనత్త మెల్లిగా అన్న మాటలు వినబడలేదు. ఆపైన తండ్రి కూడా గొంతు తగ్గించడంతో ఆ ప్రయత్నం కూడా మానుకుంది ఇందిర.

"తను చేసిందాన్లో తప్పుందా?" అని ప్రశ్నించుకుంది. ఆమె కంటికి, మనస్సుకి ఎటువంటి తప్పు కనబడకపోవడంతో తండ్రి పడుతున్న ఆందోళనకి నవ్వుకుంది.

భోజనాలదగ్గర—

"నీకు కాలేజీ ఎప్పుడమ్మాయ్?" అనడిగారు సుబ్బారావుగారు.

"ఇంకా వారంపైన ఉందిలే నాన్నా!" అంది మరేమీ హడావుడిలేదు లెమ్మన్నట్టుగా.

"కొంచెం ముందుగా వెళ్లి పుస్తకాలు అవి చూసుకోవడం మంచిది. అందుకని రేపుదయం బండి కట్టిస్తున్నాను. అత్తయ్య తెల్లవారుజామునే కాఫీ కాచిస్తుంది, తాగి బండి ఎక్కు. రేపే నీ ప్రయాణం!"

తెల్లబోయింది ఇందిర. ఉరుములేని పిడుగులాగా వచ్చిన యీ వార్తకి ఏదో చెప్పుదా మనుకుంది కాని తండ్రి ముఖవైఖరి చూస్తే నోట్లోమాట పెగలలేదు.

"ఏం?" అన్నా డాయన గట్టిగా.

"అలాగే" అంది మెల్లిగా.

రాత్రి ఆలోచనలతో సతమతమయిపోయింది. ఈ ఊరు వదిలిపోతూంటే ప్రతిసారి ఆనందంగా ఉండేది ఆమెకి — మళ్లీ బస్తీకి పోతున్నానుకదా అని. కాని ఈసారి .... అక్కడ గడిపిన నెలన్నైని రోజులు మధుర క్షణాలుగా గడిచిపోయాయి. ఆత్మీయుల్ని వదలిపోతున్నట్టుగా గుండెల్ని పిండుతున్నట్టుగా ఉంది ఆమె కీసారి.

'తనమాటలకి క్షమాపణచెప్పుకుందామనుకుంది!'

రైల్లో ఎక్కి రైలు కదలే ముందు పాలేరు రాఘవులు అన్నాడు "రాత్రి రాజశేఖరంగార్ని ఎవరో కొట్టారండి" అని.

అదిరిపోయింది ఇందిర. "అతనికి విరోధులు ఎవరుంటారు ? అని ప్రశ్నించుకుని సమాధానం స్ఫురించగానే నిలువునా వణికిపోయింది.

"ఎవరు కొట్టారు ? ఎందుకు కొట్టారు ? ఎప్పుడు కొట్టారు ?" అంది ఆత్రంగా.

"రాత్రి మాలపల్లిలో స్కూలుకి వెళ్ళివస్తుండారుటండి. దారిలో ఇద్దరు తాగి కొట్టుకుంటుంటే విడదీయబోయారంట. దాంతో వాళ్లిద్దరు కలిసి ఈ అయ్యగారిని బాదేశారు ...." అని కాసే పాగి "అసలు వాళ్ళు కొట్టుకోవాలనే కొట్టుకుంటున్నారుటండి !" అన్నాడు మెల్లిగా.

ఆశ్చర్యపోయింది ఇందిర "అంటే ?"

కాసేపు తటపటాయించి "ఎవరో గిట్టనివారు కొట్టించారని అనుకొంటున్నారండి అందరూ. లేకపోతే ఎంత మైకంలో ఉన్నా రాజశేఖరం బాబుగారిని చూడంగానే మనిషి దణ్ణం పెట్టాలిసిందే నండి మన ఊళ్ళో ! ఆయన అందరితో కలిసి తిరుగుతారండి. ఎవరితోనో కలిసితిరగటం ఇష్టం లేనివాళ్ళు చేయించారండి" అన్నాడు.

మాటలమాటున ఉన్న అర్థాన్ని గ్రహించి చేతుల్లో ముఖం కప్పేసుకుంది ఇందిర.

వీటితో సంబంధం లేనట్టుగా రైలు కదిలింది.

తను అశక్తురాలు. ఊళ్ళో ఉండగానే ఈ వార్త తెలిసిఉంటే ఎలాగోలా పోయి చూసి వచ్చేది. అయినా ఏముఖం పెట్టుకుని వెడుతుంది ? తన మూలంగా జరిగిన పనికి—తన తండ్రి మద్దతుతో జరిపించిన పనికి ఏమని సంజాయిషీ చెప్పుకుంటుంది ? .... తను చేయగలిగింది చేస్తున్నది ఒక్కటే ...... ముఖం కప్పేసుకుని కిటికీలోంచి బైటికి పెట్టేసుకుంది.

కాలేజీలు తెరిచారు. మామూలుగా వెడుతోంది ఇందిర. కాని జానకిమాత్రం ఇంకా రాలేదు. ఇప్పుడు జానకి ముఖం చూడాలన్నా సిగ్గుగా ఉంది ఇందిరకి. జరిగినదానికి మూలం తనే కదామరి!

ఇంగ్లీషు క్లాసుకి మిగిలిన ఆడపిల్లలతోబాటు ఇందిరకూడాపోయి లోపల కూర్చుంది. క్లాసులో అంతా కలకలం రేగుతోంది. కారణం అపాళ కొత్త లెక్చరరు రాబోతున్నాడుట ! ఎలా ఉంటాడు, వాడికి మొదటగా పేరు పెట్టే షైనయే అవకాశం ఎవరికి వస్తుంది ఇత్యాది చర్చల్తో చిన్నసైజు బజారులా ఉంది క్లాసు.

ఎదురుచూస్తున్నాయన రానేవచ్చాడు. వచ్చినాయన్ని చూసి ఆశ్చర్యపోయింది ఇందిర.


ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.



జమ్మివారి **లివర్‌క్యూర్**

పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు



నెలవారి మకాములు

| స్థలము | తేదీ | వేళలు | అడ్రసు |
|---|---|---|---|
| నెల్లూరు | 6 | ఉ॥ 9 నుండి 12 | అజంత హోటల్, ట్రంక్ రోడ్. |
| సికిందరాబాద్ | 8 | ఉ॥ 9 నుండి 12 | రాజ్ మహాల్ హోటల్, సరోజని దేవి రోడ్. |
| హైదరాబాద్ | 9 | ఉ॥ 9 నుండి 12 | న్యూ రాజ్ మహాల్ హోటల్, రెసిడెన్సీ రోడ్. |
| తెనాలి | 12 | ఉ॥ 9 నుండి 11 | కన్యకాపరమేశ్వరీ సత్రం. |
| చీరాల | 13 | సా॥ 3 నుండి 5 | రాజ్ మహాల్ లాడ్జి, రైల్వే స్టేషన్ దగ్గర |
| గుంటూరు | 14 | ఉ॥ 9 నుండి 12 | ది మెడికల్ స్టోర్సు, కొత్తపేట. |
| మచిలీపట్నం | 16 | ఉ॥ 9 నుండి 12 | ఆనంద ఫార్మసీ, మెయిన్ రోడ్. |
| రాజమండ్రి | 19 | ఉ॥ 9 నుండి 12 | ఈశ్వరదాస్ & కంపెనీ, ఇన్నీస్ పేట. |
| కాకినాడ | 20 | ఉ॥ 9 నుండి 11 | వి. ఎల్. మూర్తి & సన్ మార్కెట్ రోడ్. |
| మదనపల్లి | 28 | ఉ॥ 9 నుండి 11 | బృందావన్ లాడ్జి. |
| చిత్తూరు | 30 | ఉ॥ 9 నుండి 11 | ఓరియంటల్ లాడ్జి, హైరోడ్. |
| తిరుపతి | 30 | సా॥ 3 నుండి 5 | డాక్టర్ ఆర్. గోపీనాథ్, 333, కర్నాలవీధి. |

జమ్మి వెంకటరమణయ్య & సన్సు,

బ్రాంచీ:

హిందీ వీధి, గాంధీనగర్ పోస్టు, విజయవాడ-3.

ఓరుగంటివారి వీధి, విజయనగరం.

**వనితలకు మనవి**

వనితావాణికి పంపే ఉత్తరాలు క్లుప్తంగా ఉండాలి. వీలైనంతవరకూ పత్రికలో సగం 'కాలం' మించకుండా ఉంటే బాగుంటుంది. వ్రాసినవారి పేరు తప్పనిసరిగా తెలుగులోనే వ్రాయాలి. ఇంగ్లీషులో ఉండకూడదు.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
అయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

**డాక్టర్ వృత్తి చేయండి!**

ఇంటిలో విరామంగా కూర్చొని పుంజేప్పుడు, పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతీ చదువుకొని, గవర్నమెంటురిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.
వివరములకు వెంటనే వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE
(APW) Jullundhar City.

స్థాపితం 1920
రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు)
గోపాలపురం
తూ. గో. జిల్లా
కుష్ఠు
బొల్లి
మేహపాడ
వగైరా చర్మ సుఖ వ్యాధులకు
శాస్త్రీయ-
ప్రత్యేక చికిత్స.
ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము

# రాగ బంధం

రాజశేఖరం !

ఎప్పటిలా పరిపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో తన కంటెదుట కనబడుతున్న అతన్ని చూసి ఇందిర తృప్తిగా నిట్టూర్చింది. కాని అంతలోనే తనపట్ల అతని అభిప్రాయ మేమయినా మారిందేమోనన్న అనుమానం మేఘంలా కమ్ముకుంది ఆమె ముఖాన్ని.

క్లాసవగానే ఆడపిల్లల మధ్యగా నడిచి వెళ్ళిపోయింది ఇందిర.

తనకోసం ఆగుతుందేమోనని గుమ్మంలో నిలబడ్డ రాజశేఖరం నిరాశచెందాడు. పిలుద్దామని నోటిదాకా వచ్చింది కాని అది కాలేజీ అన్న విషయం స్ఫురించి భారంగా స్టాఫ్‌రూం కేసి వెళ్ళిపోయాడు.

క్లాసులో కుర్రాళ్ళు తేరుకుని పేరేమీ దొరక్క తాత్కాలికంగా రాజేంద్రకుమార్ అని పెట్టుకుందాం—పోలిక బాగాఉంది అనుకున్నారు.

జానకిరాకతో స్తబ్ధుగా ఉన్న కథకి మళ్ళీ చలనం కలిగింది. ఇందిరతో మాట్లాడుదామని ప్రయత్నిస్తున్న అన్నగారిని అతనితో మాట్లాడేందుకు భయపడుతున్న ఇందిరని తన ఇంటిలోకి ఒకరికి తెలియకుండా ఒకరిని పిలిచి హఠాత్తుగా సమావేశపరచింది.

అతనితో ఏకాంతం లభించగానే మనస్సులో తను పడుతున్న క్షోభ అంతా కన్నీళ్ళ రూపంలో బయటకు వచ్చేసింది ఇందిరకి. "నన్ను క్షమించండి. నావలన మీకు చాలా అనర్థాలు కలిగాయి" అంది. బుగ్గలమీదుగా కన్నీళ్ళు పమిటలో ఇంకిపోతున్నాయి.

రాజశేఖరం నిండుగా నవ్వి ఆమె ముఖాన్ని రెండు చేతులతోనూ పొదివి పట్టుకుని "ఆ అనర్థాలకి శిక్ష అనుభవించేందుకు సిద్ధంగా ఉన్నారా మరి ?" అన్నాడు ఆమె కండ్లలోకి చూస్తూ.

"ఊ" అంది రెప్పలు బరువుగా వాల్చేసి.

"ఇది" అంటూ ఆమెను దగ్గరకు తీసుకున్నాడు.

అప్పుడే లోపలికి వచ్చిన జానకి పొంగిపోయింది చూసిన దృశ్యానికి. అప్పుడే సుఖాంతం శోభ ఇవ్వకూడదు. రోయ్—ఇంకా స్థానిక విలన్' అయిన ఇందిర నాన్నగార్ని కూడా ఒప్పించాలి.

* * *

"ఇందిర కనబడటం లేదన్న" వైరు అందుకుని కంగారుగా వచ్చిన సుబ్బారావుగారిని కూర్చోపెట్టి ఇందిర పినతల్లి కళ్యాణి "మొన్న వచ్చినప్పటి నుంచి అదోలా ఉంది బావా! లాలించి అడిగితే చెప్పింది. మా నాన్న నేను ప్రేమించిన అబ్బాయిని చేసుకోనీయడు. అతన్ని చేసుకోకపోతే నేను బతకలేను" అని. దాంతో నేను కేకలేశాను. "మీ నాన్న అటువంటి మూర్ఖుడు కాడు. నువ్వంటే ఆయనకి ప్రాణం. పైగా నువ్వు కావాలంటున్న కుర్రాడు కూడా మంచివాడు—చదువుకున్నవాడు. అన్ని హంగులూ ఉన్నవాడు కాబట్టి తప్పక ఒప్పుకుంటాడు మీ నాన్న" అని చెప్పాను. అయినా ఏడుస్తూనే ఉంది. మొన్న ఉదయం స్నేహితురాలింటికి వెళ్ళింది మళ్ళీ రాలేదు." అంది

సుబ్బారావుగారు కన్నీళ్ళు పెట్టుకుని "నేను మాత్రం కాదంటానా! దానికన్న నాకు కావలసిందేముంది. అతనూ శ్రేష్ఠుయినవాడు. లేకపోతే నామాట కాదంటాడన్న కోసం తప్ప .... నా తల్లి కనబడితే నేనే వెళ్ళి అతన్ని బతిమాలి అల్లుణ్ణి చేసుకుంటాను" అన్నాడు.

"అప్లికేషన్ శాంక్షన్ అయింది రావయ్యా శేఖరం" అంది కళ్యాణి.

జానకి, ఇందిర రాజశేఖరం గదిలోంచి బయటికి వచ్చారు నవ్వుకుంటూ.

"మిమ్మల్ని అనవసరంగా కష్టపెట్టాం. క్షమించండి మావయ్యగారూ" అన్నాడు రాజశేఖరం దగ్గరగా వచ్చి.

మొదట కొంచెం ఆశ్చర్యపోయినా సర్దుకుని "మొత్తానికి మా మరదలు పిల్ల పరాచికాలు బాగానే ఆడుతుందే! ముసలాళ్ళకి ఈమాత్రం షాక్ ట్రీట్‌మెంట్ కావాలిలేవయ్యా శేఖరం. లేకపోతే దారిలోకి రారు. ఏమ్మా ఇందిరా — ఇదుగో నీ రాజశేఖరుడు" అన్నారు. ★

ఇంటిల్లిపాదికీ
ఆనందంచేకూర్చే
ఆంధ్రసచిత్రవారపత్రిక
తప్పక చదవండి!

తెలుగు వారపత్రికలన్నిటిలో 'ఆంధ్రసచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అత్యధికమైనది. ప్రకటనలను ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వేసి మీ వ్యాపారం అభివృద్ధి చేసుకోనండి. వివరాలకు అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్ 'ఆంధ్రసచిత్ర వారపత్రిక' 7 తంబుచెట్టివీధి, మద్రాసు-1 కి వ్రాయండి.